

# వెండిలోకం - సింహాలపేట

## కథ

**సింహాన్ని అవలీలగా చంపగలనని నాకు పన్నెండేళ్ళ వరకూ వున్న ఓ దృఢ విశ్వాసం. అయితే పదహారేళ్ళొచ్చేసరికి అంత సులభం కాదని తెలిసింది.**

**నా అదృష్టమేమిటంటే ఆ కాలంలో నాకే సింహమూ తారసపడకపోవడం.**

**ఇరవయ్యో ఏట అర్థమైంది సింహం తోకను కూడా విరగ్గొట్టలేనని.**

రైలు కుదుపులు లయబద్ధంగా, హాయిగా వున్నాయి. రైలు తరుముతూంటే దగ్గరి దృశ్యాలు పరుగెత్తుతుంటే దూరంవి నింపాదిగా నడుస్తున్నాయి. కంపార్టుమెంటులో గోలగోలగా మాట్లాడుకుంటూ అందరూ. నేనొక్కణ్ణే ఏవో ఆలోచిస్తూ-

బాగా చలి! కిటికీ అద్దాన్ని బాది జారిజారిపోతున్న ఈదురుగాలి బయట.

మాట్లాడుతుంటే నోళ్ళల్లోంచి మంచు ఆవిర్లు!

ఏదో స్టేషన్! పేరు చిత్రంగా ఉంది.

చీమలపేట!

రైలు ఆగేటప్పటికి ప్లాట్‌ఫాం నిండా చీమలు సూట్ కేసులేసుకుని!

నేను ఉలిక్కిపడి కిటికీకి మొహం అదిమి పెట్టి చూశాను.

నిజంగా చీమలే! మనిషి పరిమాణంలో వున్న చీమలు!! ట్యూబ్‌లైట్ వెలుతుర్లో అటూ ఇటూ తిరుగుతూ... బెంచీల మీద లగేజితో కూచొని ఎదురుచూస్తూ...న్యూస్‌పేపర్లు చదువుకుంటూ...గొడవ చేస్తున్న పిల్లచీమల్ని కసురుకుంటూ...

వెంటనే కంపార్టుమెంటులోని నా తోటి ప్రయాణికుల వైపు చూశాను. ఎవ్వరూ ఆశ్చర్యపోవడం లేదు. మామూలుగా కాఫీ తాగుతూనో, కిళ్లీ ఉమ్మేస్తూనో యథాలాపంగా ప్లాట్‌ఫాం వంక చూస్తున్నారు. వీళ్ళెవరికీ వింతగా కానీ, కనీసం చీమ కుట్టినట్టుగానన్నా లేకపోవ

**రమణజీవి**

డం, మరింత విస్మయంలో [illegible]ంచేసింది నన్ను.

ఇదంతా బాగా తెలిసిన, అలవాటైన వ్యవహారంలాగా నింపాదిగా వున్నారు అందరూ. ఇందరికి తెలిసిన ఈ చీమలపేట గురించి నాకొక్కడికే తెలియకపోవడం ఏమిటి?

కిందికి దిగాలంటే భయమేసి కిటికీలోంచి చూస్తూ కూచున్నా. ఇంతలో ఓ ఆడచీమ లెదర్‌బ్యాగ్‌తో నేనున్న కంపార్ట్‌మెంట్ డోర్‌లోంచి ఎక్కుతోంది. నేను మెడ విరిగేలా తల పక్కకి వంచి ఎట్లా ఎక్కుతుందోనని చూస్తున్నాను. కానీ చాలా సునాయాసంగానే ఎక్కేసింది.

ఆశ్చర్యమేమంటే ఆమెని ఎవరూ ప్రత్యేకంగా చూడడం లేదు.

వచ్చి నా ఎదురుగా సీట్లో కూచుంది. ఆమె కట్టుకున్న చీర పంచదార రంగులో మెరిసిపోతోంది. తలకి మఫ్లర్, కళ్ళకి గాగుల్స్, కూర్చుని కూర్చోగానే గాగుల్స్ బ్యాగ్‌లో పెట్టేసి ఏదో ఇంగ్లీషు నవల తీసింది బైటికి. బహుశా అసంపూర్ణంగా వొదిలేసిన ఆ నవలని పూర్తి చెయ్యాలనే తహతహ ఆమె చేతుల్నిండా. ఈ లోకంతో ఏ సంబంధమూ లేనట్టు చదువుకుంటోంది. వంకాయ రంగు లిప్‌స్టిక్ రాసుకున్న ఆమె పెదాలు కొద్దిగా తెరుచుకుని, అప్పుడప్పుడూ చిన్నగా కదులుతున్నాయి, పదాలకు అనుగుణంగా. పెద్దపెద్ద కళ్ళరెప్పలు కిందికి వాలి. రెప్పలు ఎత్తితే బాగుండు!

ఆమె గొంతు ఎలా వుంటుందో వినాలని కుతూహలం! మాట్లాడాలని కోరిక.కానీ ఎలా? సందర్భంకోసం కాచుకుని కూచున్నా ఆమెవైపే తదేకంగా చూస్తూ.

రైలు కదిలింది. హడావిడిగా ఓ ఇరవయ్యేళ్ళ యువకుడొకడు వచ్చి ఆమె పక్కన కూచున్నాడు. ఆమె ఒకసారి తలతిప్పి చూసి మళ్లీ చదువుకోవడంలో మునిగిపోయింది.

నాకెందుకో ఆ కంపార్టుమెంటునిండా ఏదో పొరపాటు పొగలాగా వ్యాపిస్తున్నట్టు అనిపించింది. చాలా పొరపాట్లలాగే జరగాల్సిన నష్టం జరిగాక కానీ ఈ పొరపాటూ అర్థం కాకపోవచ్చు.

ఆ యువకుడు నిద్రపోతూ తలని ఆమె భుజం మీదికి వాల్చాడు.

"ఏయ్ మిస్టర్! సరిగ్గా కూచో" మెడను నిటారుగా పైకి లాక్కుంటూ అంది పాత సినిమాల్లో హీరోయిన్‌లా. ఆమె స్వరం సన్నగా, బంగారపు తీగలా వుంది.

అతడు నిద్రలోంచి ఉలిక్కిపడ్డట్టు లేచి "సారీ మేడం" అని సరిగ్గా సర్దుకుని కూచున్నాడు.

అయితే కాసేపటికే మళ్ళీ నిద్రపోతున్న అతడి చెయ్యి ఆమె తొడమీద పడింది. ఆమె పుస్తకం మూసేసి, పూర్తిగా ఆ యువకుడివైపు తిరిగి "ఏయ్! వెధవ్వేషాలు మానేస్తావా? లేదా?" అరిచింది.

నేను ముందుకు వొంగి ఆ యువకుడి ముంజేతిమీద తట్టాను.

"బుద్ధిలేదా నీకు? ఏంటి సంగతి! ఏ ఊరు మంది" అన్నా కోపంగా.

ఆ యువకుడు పైనించి తన బ్యాగ్ తీసుకుని "సారీ... సారీ బాస్...సారీ మేడం" తొట్రుపాటును నటిస్తూ అవతలికి తిరిగి నవ్వుకుంటూ, హడావిడిగా వెళ్ళిపోయాడు.

ఆ చీమ యువతి నావైపు కృతజ్ఞతాపూర్వకంగా చూస్తూ చిన్నగా నవ్వింది.

"సెన్స్ లేదండీ. పేరుకే చదువు. వీళ్ళకంటే పల్లెటూరి వాళ్ళు నయం. సెన్స్‌లెస్ ఫెలోస్" అన్నా. మళ్ళీ నవ్వింది మెల్లిగా. చాలా వింతగా వుంది ఆమె నవ్వు. చిన్నిపిట్ట ఆకు మీద వాలినట్టు.

"ఎంతదాకా మీరు?" అడిగాను.

"సింహాల పేట"

ఉలిక్కిపడ్డాను.

"సింహాలపేటా! ఎంతదూరం ఇక్కణ్ణించి" అడిగా ఆదుర్దాగా, జేబులోంచి కర్చీఫ్ తీసుకుని నుదుటి మీద వొత్తుకుంటూ.

"వచ్చే స్టేషనే"

"అవునా...!" వెనక్కి వాలిపోయాను. అప్పుడే ఎవరో అమ్ముకునేవాడు "మేక తొడై...మేక తొడై..." అంటూ 'మసాలా వడై" అన్న లెవల్లో అరుస్తూ రావడం వినిపించింది. దగ్గర కొచ్చేశాడు. చూస్తే పెద్ద అల్యూమినియం ట్రే నిండా మేక మాంసం పచ్చిది!

ఇహ లాభం లేదు. నాకు రూఢీ అయిపోయింది. ఈ కంపార్టుమెంటులో చాలా పెద్ద పొరపాటే పొగలాగా వ్యాపిస్తోందని. సంథింగ్ రాంగ్! నాకు చాలా ఇరకాటంగా, ఊపిరాడ నట్టుగా ఉంది.

కంపార్టుమెంటు మీద ఏవో వింత జీవులు గొంతు కూచుని లోపలున్న మమ్మల్నందర్నీ ఏం చేయాలాని గుసగుసలు పోతున్నట్టుగా ఉంది.

**కిందికి దిగాలంటే భయమేసి కిటికీ లోంచి చూస్తూ కూచున్నా. ఇంతలో ఓ ఆడచీమ లెదర్‌బ్యాగ్‌తో నేనున్న కంపార్ట్‌మెంట్ డోర్‌లోంచి ఎక్కుతోంది. నేను మెడ విరిగేలా తల పక్కకి వంచి ఎట్లా ఎక్కుతుందోనని చూస్తున్నాను. కానీ చాలా సునాయాసంగానే ఎక్కేసింది.**

సింహాలపేట రాకముందే దిగిపోవాలి. కానీ ఎలా...? వచ్చే స్టేషన్ అదేనే.

ఛెయిన్ లాగి దిగితే...!? అదే బెస్ట్! పైనించి సూట్‌కేస్, ఎయిర్‌బేగ్ చేతికి తీసుకున్నాను హడావిడిగా. చీమ యువతి కళ్ళెత్తి చూసింది బుక్కు మధ్య సన్నటి చూపుడువేలుంచి మూసేస్తూ.

"సింహాలపేటకి ఇంకా అరగంట టైముంది" అంది వాచీ చూసుకుంటూ. జవాబు తోచలా నాకు.

"అంటే... నే... నేను... అయినా వొక్కటి చెప్పండి. మీరు మనిషా? చీమా?" అప్రయత్నంగా ఏదో ఉద్వేగంలో అడిగేసి, చాలా ఆత్రంగా ఆమె జవాబు కోసం ఎదురుచూస్తూ నించున్నా.



ఆమె సూటిగా చూసింది నా వైపు. చాలాసేపు! సుమారు రెండు నిమిషాలు!! నేనే మూడుసార్లు కళ్లు ఆర్పాల్సి వచ్చింది. ఒకసారి తల గోక్కుంటూ ఆమె చూపుల్నించి తప్పించుకోవాల్సి వచ్చింది. తరువాత నిశ్శబ్దంగా లేచి నిలబడి కుచ్చిళ్ళు సర్దుకుని చెప్పులు వేసుకుంది. అడుగునించి తన బ్యాగు తీసి భుజానికి తగిలించుకుని-

"పద నేను లాగుతాను ఛెయిను" అంది గాగుల్స్ పెట్టుకుంటూ.

నివ్వెరపోయాను! ఇదెలా సాధ్యం? ఊహించిందేమో. కంపార్టుమెంటు నిండా అలుముకుంటున్న పొగ మళ్ళీ నా స్ఫురణలోకొచ్చి, సంథింగ్ రాంగ్...సంథింగ్ రాంగ్ అని గొణుక్కుంటూ, ఉలెన్ కోటుని కిందికి లాక్కుంటూ ఆమె వెంట బయలుదేరాను.

ఇద్దరమూ రైలు దిగాం.

రైలు టీసీ గానీ, డ్రైవరు కానీ ఎలాంటీ గొడవా పడలేదు మాతో!

రైలు ఆగినా కీచుమనే బ్రేకుల శబ్దం ఇంకా వస్తూనే ఉంది. పొడిగించబడిన శబ్దం!

ఏదైనా సాధ్యమయ్యే కాలంలో వున్నట్టుంది నేను!

చుట్టూ నక్షత్రాల వెలుగు తప్ప అంతా చీకటి. ఏదో అసహజమైన దాన్ని పసిగట్టినట్టు కీచురాళ్ళ వొకటే రొద. వొణికిస్తున్న ఈదురు గాలి అలలు అలలుగా. రైలు మా ఇద్దర్నీ వొదిలేసి వెళ్ళిపోయింది.

"మీరు ఈ రాళ్ళు, రప్పల్లో నడవలేరు. అటువైపు ఒక కాలిబాటవుంది పదండి" అంది.

"ఇటివ్వండి. నేను మోస్తా" అంటూ ఆమె భుజానికున్న బ్యాగు తీసుకోబోయాను. పెద్ద పెద్ద కళ్ళు వింతగా తిప్పుతూ-

"ఒద్దొద్దు. మీ సంగతి మీరు చూసుకోండి చాలు" అంది ముక్తసరిగా.

ఇద్దరమూ ఆ చీకట్లో పడి నడుస్తున్నాం. ఆమె ముందు, నేను వెనక. చీకటికి చిల్లుచేసే దీపంలాంటి నిశ్శబ్దం మా మధ్య. నేను భరించలేక-

"చూడండి. మీరు ఇందాకటి నా ప్రశ్నకు జవాబివ్వనే లేదు" అన్నా.

ఆమె ఏం మాట్లాడకుండా నడుస్తూనే వుంది ఏమీ వినబడనట్టే. నాకే అనుమానం వచ్చింది ఇంతకీ ఆమెను అడిగానా లేదా అని. మళ్ళీ అదే అడిగాను. ఆమె మాత్రం మౌనంగానే నడుస్తూ.

నాలో ఒకవైపు నుంచి భయం!

"ఇదిగో మిమ్మల్నే" గట్టిగా అరిచాను గొంతు చించుకుని.

"వూహూ... వేస్ట్! నా అరుపు దూరంగావున్న కొండను ఢీకొని మళ్ళీ నాకే తగిలింది.

గబగబా ముందుకు నడిచి ఆమెకు అడ్డుగా నిల్చున్నాను. ఆమె తలెత్తి నా మొహంలోకి చూసింది.

"ఏం ఆగలేవా కాసేపు"

నువ్వులోకి దిగేసింది. నా అసహనమే నన్ను ఒక అర్భకుడిగా మార్చేసింది. ఆ భావనకు మరింత రెచ్చిపోయి ఇంకా గట్టిగా అరిచాను, చేతిని అడ్డంగా ఛాస్తూ. "లేదు చెప్పాల్సిందే!"

ఆమె ఆగి నిదానంగా ఒక ఏబ్రాసిని చూసినట్టు చూసింది నన్ను.

తలని వోసారి చిరాగ్గా అడ్డంగా ఊపుకుంది.

"చూడు చిన్నప్పుడు నీకు సింహం పట్ల వున్న అభిప్రాయమే కరెక్ట్. తరువాత బాగా పాడయ్యావు"

దేవుడా! ఏవో శక్తులు కూడా ఉన్నాయన్న మాట ఈమెకి. ఇక చచ్చానే. ఆ తర్వాత మాట్లాడ్డానికేమీ లేక మౌనంగా ఆమెను అనుసరించాను.

ఎండిపోయిన చెట్ల గుహలోంచి ప్రయాణిస్తూంటే నాకు ఒళ్ళు గగుర్పొడిచింది. ఆకాశం ముక్కలు ముక్కలైనట్టు కనిపించి నక్షత్రాలన్నీ ఒంటరితనంతో, శ్వాస ఆడనట్టు ముడుచుకుని... దిగులు దిగులుగా...

"నాతో పడుకోవాలనే ఆలోచన వచ్చింది కదూ రైల్లో" అడిగింది వున్నట్టుండి, తల వంచుకుని నడుస్తూనే.

గతుక్కుమన్నాను. నాలోవున్న అనేక వొంటరితనాలు గలగలా శబ్దం చేశాయి. ఏవో గంటలు వాయిస్తున్నట్టు...అన్ని శబ్దాల్నీ కలిపి ఒకే రూపుగా కూడదీసుకుంటూ-

"వూ! కానీ నాకు ఎవరితో అంటే వాళ్ళతో అట్లా అనిపించదు. నేను అట్లాంటి రకాన్ని కాదు. మీరు చీమ స్త్రీ కదా... అందుకని... ఎట్లా వుంటు..." అన్నాను నసుగుతూ అబద్ధాలు చెప్పే వేస్ట్.

"వొద్దు వొద్దు...ఎక్స్‌ప్లెనేషన్స్ నిన్నడగలా. నాక్కావలసింది సూటిగా జవాబు. ఇక నెక్స్ట్ కొశ్చన్... నీలో లేకుండా ఇతరుల్లో వుండాలని నువ్వు కోరుకున్న లక్షణాలేమిటో చెబుతావా కాస్త" అడిగింది.

నీ తప్పుల గురించి చెప్పు అన్నట్టు ధ్వనించింది ఆమె ప్రశ్న.

నా లోపలికి తొంగి చూడ్డంతో ప్రారంభించిన వాణ్ణిలా నిరాటంకంగా నా లోపల సంచరించే స్థితికి వచ్చేశాను. ఎక్కణ్ణించో విస్తరించిన స్పృహతో, నా జ్ఞాపకాల పొరల్ని కూడా ఒక తేలికపాటి ప్రయత్నంతో తొలగించుకుంటూ ప్రయాణించే శక్తి నాకే అబ్బురంగా తోచింది.

ఏ వయసులోకి కావాలంటే ఆ వయసులోకి ప్రయాణించి అన్ని సంగతులూ చెప్పాను. నా పాపపు పనులు, నా పాడు ఆలోచనలు అన్నీ.

"ఇప్పుడు చెప్పు. నువ్వు చాలా మంచివాడివని కదా నీ అభిప్రాయం"

"అదంతా భ్రమ. ఇతరులు ఎంత చెడ్డవా, నేనూ అంత చెడ్డవాడినని ఇప్పుడే తెలిసి. నాకే సిగ్గుగా ఉంది. ఇంతకాలమూ నాల తప్ప మనుషులందరిలో ఏదో తప్పు కనిపిస్తూనే వుండింది" అన్నాను, ఎలాంటి సంకోచమూ లేకుండా.

అయితే తలలో వొక పెద్దరాయి కరిగిపోయినట్టు హాయిగా వుంది. నవ్వొచ్చింది నిష్కారణంగా.



ఎగ్జార్సిస్ట్‌లో దయ్యం పిల్లలాగా తల వొంచుకుని, నవ్వుకుంటూంటే ఆమె నా బుగ్గల్ని నొక్కి-

"ఇందుకే నువ్వు చీమలపేటను చూడగలిగావు" అని నా చెయ్యిని సున్నితంగా పట్టుకుంది. ఆమె స్పర్శలో జలపాతపు నీళ్ళలో ఈదే చేపల చలనవిద్యుత్తు.

సంతోషంగా నడుస్తున్నాను.

"అటు చూడు" అంది వేలుతో ఆకాశం వంక చూపిస్తూ.

ఆకాశంలో ఉల్కలు వర్షంలా కురుస్తున్నాయి. కొన్ని లక్షల ఉల్కలు! నక్షత్రాలన్నిటికీ వున్న ఫళంగా తోకలు మొలిచినట్టుగా వుంది.

పరమాద్భుతమైన దృశ్యం!

"ఇంకా చాలా చాలా వున్నాయి. రా..." అంటూ మైదానం మధ్యలో వున్న ఒక తలుపు వైపు అడుగులేసింది.

"చూశావా? ఈ మైదానపు తలుపు. ఈ తలుపు అవతల ఏముందో తెలుసా..."

తలుపు దాటిన మరుక్షణం తెల్లగా మెరుస్తున్న లోకం.

వెండిలోకం!

వూహలు కూడా అందుకోలేనంత సౌందర్యం. అయితే తెల్లారుఝాము.

నా లోపలికి తొంగి చూడ్డంతో ప్రారంభించిన వాణ్ణిలా నిరాటంకంగా నా లోపల సంచరించే స్థితికి వచ్చేశాను. ఎక్కణ్ణించో విస్తరించిన స్పృహతో, నా జ్ఞాపకాల పొరల్ని కూడా ఒక తేలికపాటి ప్రయత్నంతో తొలగించుకుంటూ ప్రయాణించే శక్తి నాకే అబ్బురంగా తోచింది.

వాచీ చూసుకుంటే రాత్రి వొంటిగంట.

"నువ్వు దేన్నీ కొలవొద్దు ఇక్కడ. నీకు చాలా తెలుసనుకుంటున్నట్టుంది, రాత్రీపగళ్ళ గురించి. నీకు తెలిసిందాంట్లో నిజం శాతం ఎంతో నీకు తెలీదు! పైకి విసిరిన వస్తువు కిందికే ఎందుకు పడుతుందో తెలుసా? గురుత్వాకర్షణ అనుకుంటావు, అదీ ఎవరో చెప్పగా విని. పిచ్చివాడా! నీకు దుఃఖం ఎక్కణ్ణించి వస్తుందో తెలుసా? ఆనందం ఎక్కణ్ణించి వస్తుందో... ఆశ్చర్యం... కోరిక... భయం... నిద్ర... మరణం... కిర్వం... తార్విణ్ణమ్వక్యత... ప్వకర్విత్నవ్ణ్... అక్స్వన...ఒఉత్ణేనోక్రతం...ఈ అనుభూతులన్నీ ఎక్కణ్ణించి కలుగుతున్నాయో తెలుసా" అంది ఆమె, నా వాచీ తీసి మైదానంలోకి విసి రేస్తూ.

"వూహూ" తల అడ్డంగా వూపాను, అయోమయంగా.

"నీకు తెలిసిందంతా కేవలం నమ్మటం. ఆ నమ్మటం నీకు హాయిగా వుంటే దానికోసం ఆరాటపడ్డం, పోరాడ్డం...నిజంతో నీకేం పని? నీ చిన్ని స్వార్థం తృప్తిపడితే చాలు. నెలకు ఒక ఇరవై వేలొస్తే చాలు"

నేను మౌనంగా వింటున్నాను.

"నీ పరిమితమైన స్వార్థంతో లోకానికి ఏం పోగొడుతున్నావో, నువ్వేం పోగొట్టుకుంటున్నావో తెలుసా?"

చెప్పమన్నట్టు చూశాను.

"ఏం పోగొట్టుకుంటున్నావంటే... అటు చూడు" అంది.

రెండు వెండి జింకలు గాలిలో తేలుతూ వస్తున్నాయి. వెండిచెట్లు గాలిలో వరసలు వరసలుగా ఎగురుతూ ఎటో పోతున్నాయి. వెనకాల మిలమిల మెరుస్తున్న ఆకాశంలో ఉదయిస్తున్న సూర్యుడు. కాంతి వలయాలు వలయాలుగా విస్తరిస్తూ. వెండి అంచుల మబ్బులు. పక్షుల గుంపులు తళతళ లాడుతూ.

ఆనందం నన్ను సుడిగాలిలా ముంచేసింది. ఎన్నడూ ఎరగని ఆనందం!

అంత ఆనందానికి శరీరమంతా కరిగిపోతున్నట్టుగా వుంది. ఎగరాలనిపించి మడమల్ని కొంచెం పైకి లేపాను. అంతే గాలిలోకి లేచాను. గాలిలోకి లేవడమేంటి అసలు? ఓ...ఓ... ఓఓ...ఓ...కీచుగా అరిచాను.

అట్లా చాలాసేపు గాలిలోకి ఎగురుతూ, దిగుతూ, గాలిలోనే ఈత కొడుతూ ఆనందించాను. ఆకాశంలోని పక్షుల గుంపు మధ్యలోకి దూరి వాటిని చెల్లాచెదురు చేసి, ఆడుకుంటూంటే ఆమె పడీ పడీ నవ్వింది.

ఆమెను ఇంకా నవ్వించాలని చెట్ల కొమ్మల మీద వాలి అక్కడున్న పిల్లకోతుల్తో కొన్ని కోతి ఆటలు ఆడి, ఆడీ చివరికి అలసిపోయి మెల్లిగా కిందికి దిగాను.

నా కాకీరంగు సూట్‌కేస్ సైతం వెండిలా మెరుస్తోంది.

"ఇక్కడ రంగులుండవు. అంతా బ్లాకండ్ వైట్. రంగులంటే కళ్ళల్లోని మురికి" చెప్పింది. ఆమె స్వరంలో ఏ విషయాన్నీ నమ్మించే ప్రయత్నం లేదు.

వూరికే నావైపు చూస్తూ తనతో తను మాట్లాడుకుంటున్నట్టుంది. "రంగులంటే కళ్ళల్లోని మురికి కాదు" అని చెప్పడానికి కూడా వెనుకాదనితనం ఆమె గొంతులో!

ఇద్దరమూ ఆ అద్భుత లోకంలో నడుస్తున్నాం.

(మిగతా 27వ పేజీలో)

# వెండిలోకం- సింహాలపేట

(22వ పేజీ తరువాయి)

దారి పొడవునా వెండి ఫెర్న్, విసనకర్రల్లా గాలికి వూగుతూ, కాళ్ళకు మెత్తగా రాసుకుంటూ.

ఒక కొలను గట్టున కూచున్నాం. పాలరాతి కలువలు కొలను నిండా.

"ఎట్లా వుంది వెండిలోకం?" కొలనులోకి చిన్ని రాయి ని విసిరేస్తూ అడిగింది. ఆ రాయి చుట్టూ విస్తరిస్తున్న వెండి అలల్ని, ఆ తాకిడికి నిదానంగా పైకి లేచిన పెద్ద పెద్ద రెక్కల వెండి కొంగల్ని చూస్తూ-

"ఓ సూపర్" చెప్పా ఉత్సాహంగా, ఆమె పొట్లంలోంచి పాప్‌కార్న్ కొన్ని నోట్లో వేసుకుని నవ్వులుతూ.

నవ్వింది వూరికే. నవ్వి "ఏదీ వోసారి కళ్ళు మూసుకో" అంది.

కళ్ళు మూసుకుంటే నేను రైల్లో ప్రయాణిస్తున్నాను. కళ్ళు తెరిస్తే ఎదురుగా వెండిలోకం. కాసేపయ్యాక మళ్ళీ కళ్ళు మూసుకుంటే సికింద్రాబాద్ స్టేషన్‌లోంచి బయటికి నడుస్తున్నాను, బ్యాగూ సూట్‌కేస్‌తో. కళ్ళు తెరిస్తే మళ్ళీ వెండిలోకం.

"అసలీ వెండిలోకం వుండేది హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్‌లోనేనా? ఎప్పుడయినా రావచ్చా?"

మళ్ళీ నవ్వింది.

"పిచ్చీ! ఈ వెండిలోకమనేది కేవలం మన ప్రయాణం లో మొదటి మెట్టు. ఇంకా వంద మెట్లున్నాయి. వందో మెట్టు ఎట్లా వుంటుందో వూహించగలవా?"

నేను ఆబ్బురంగా చూశాను, కళ్ళు ఇంతింత చేసుకుని.

"ఇదే వూహించలేకపోయాను. వందోది ఎట్లా వూహిస్తా" చేతులు హొళ్ళో పెట్టుకుని కాళ్ళు వూపుతూ అన్నాను.

"ఇంద్రియాలు దాన్ని తాకను కూడా తాకలేవు" అంది తన్మయత్వంగా ఎటో చూస్తూ.

"అయితే ముందు రెండో మెట్టు చూద్దాం ప్లీజ్" ఆతు రతగా అడిగాను.

ఇద్దరమూ గాలిలోకి లేచాం. వెండి గాలి మెత్తగా తాకుతూ.

"ఆ పక్కనేముందో చూశావా?" అంది నా భుజాన్ని తడుతూ.

పక్కకి చూస్తే విద్యానగర్. మా అపార్ట్‌మెంటు. రోడ్డు మీద క్రికెట్ ఆడుకుంటున్న సాకేత్, రోహిత్, శైలూలు. ఆమెవైపు తల తిప్పి ఆశ్చర్యంగా చూశాను.

మనం ముందుకు పోతున్నట్టే కదా రెండో మెట్టుకు" నిర్ధారించుకోవడం కోసం అడిగింది నన్ను. తరువాత ఆటో డ్రైవర్‌తో "బాబూ! ముందుకెళ్ళి రైట్ తీసుకో" అంది.

"బాబూ...బాబూ...! ఒక్క నిమిషం ఇక్కడ...ఆ నల్ల గేటు ముందు...లెఫ్ట్‌సైడ్ ఆపు వొక్క నిమిషం..."ఆటో డ్రైవర్‌తో అని.


"ప్లీజ్. ఇక్కడ దిగిపోతా. ఎందుకంటే మా చిన్నా ఫీజుకు రేపే లాస్ట్ డేట్ అది కూడా ఎల్లుండి ఒక బుక్కు ఇనాగరేషన్. ఇన్‌సైడ్ టెక్స్ట్ ఇంకా ప్రింట్ కాలా. ప్రింటింగ్...బైండింగ్...ఎప్పుడవుతుందో...ఏమో...ప్లీజ్ దిగిపోతా" అన్నాను. దిగిపోతా" అన్నాను ఎండిన మొహాన్ని దాచుకుంటూ చీమ యువతితో.

ఆటో కదిలే ముందు నా చేతిలో ఏదో వస్తువు పెట్టింది.

మలుపు తిరిగిందాకా ఆటోనే చూస్తూ నించున్నా.

అరచేతిని విప్పి చూసుకుంటే నా వాచీ! అంటుకత్తెర వేయించుకున్న సింహం మొహంలాగా.

# హానిచేసే అరుణ పిరానా



సాధారణంగా నేలమీద సంచరించే శాకాహారులకు మాంసాహారులు జీవితాన్ని దుర్భరం చేస్తాయి. అవకాశం వస్తే శాకాహారులు నీటివనరులలోకి పోయి రక్షణ పొంద డానికి ప్రయత్నిస్తాయి. కానీ అక్కడ కూడా వాటికి శాంతి లేకుండా చేసేది ఈ పిరానా (Piranha) ఇది దక్షిణమెరికా వాసి. పిరానా కేవలం ఒక మంచినీటి చేప. ఆకారం చిన్నగా 25-30 సెం.మీ. వుంటుంది. అమెజాన్ నదిలోవుంటాయి. వీటిలో సుమారు 20 జాతులున్నాయి. అన్నిటి కన్నా అరుణ పిరానా అతిఘోరమైంది. హాని చేసేది. శాస్త్రీయంగా దీనిని Rooseveltiella Nattereri అంటారు. ఏదైనా ఒక జంతువు నదిలోకి ప్రవేశిస్తే కేవలం 2-3 నిమిషాల్లో ఎముకలు మాత్రమే మిగులు తాయంటే ఈ చేప భయంకర లక్షణమేమిటో తెలుస్తుంది.

ఈ చేప దవడలు పొట్టిగా వుంటాయి. దంతాలు వాడిగా వుండి భయం కల్పి స్తాయి. నీటిలో ఏమాత్రం అలజడి అయినా వందలకొద్దీ క్షణాల్లో చేరిపోతాయి. Feeding Frenzy అనే లక్షణాన్ని చూపుతాయి. ఆ ఉత్సాహం, తొందర, హడా వుడి చూడాల్సిందే. సొరచేప, రాబందు, అడవి కుక్కల్లోనూ ఈ లక్షణం కనబడుతుం ది. ఒక పిరానా ఏదైనా జంతువు మీద పడి దాడి చెయ్యడం గమనిస్తే మిగతావన్నీ మరుక్షణం గుంపుల్లా చేరతాయి. ఒక రక్తపుబొట్టు నీటిలోపడినా ఎక్కడున్నా సరే ఆ వాసన గ్రహించి గుమిగూడతాయి. ఆ జంతువు మాత్రం అభాగ్యురాలే. శరీరం నుంచి సజీవంగానే ఖండఖండాలు ఊడబెరికి ఆరగిస్తాయి. దక్షిణ అమెరికాలో పెకరీ, కాపిబారాఅనే సుమారు సైజు జంతువులు వీటికి ముఖ్య ఆహారం.

**వన్యప్రాణులు**

అమెజాన్ నది ఒడ్డున కొంగలు చెట్ల మీద గూళ్ళు కట్టుకొంటాయి. గుడ్ల నుంచి బయటకు వచ్చిన పిల్లలు బయట కొమ్మల మీద సంచరిస్తూ ప్రమాదవశాత్తు జారి నీటిలో పడతాయి. వందలాది పిరానాలు చేరి క్షణా ల్లో కేవలం ఈకలు మాత్రం వదుల్తాయి. వాస్తవానికి ఈ చేపలు దిగువ ఏవైనా పడ తాయేమోనని అలా కాచుకొని ఉంటాయి. ఇలా చాలా కొంగలు వాటికి ఆహారం అయి పోతాయి. అయినా సీజన్ అయ్యాక వేలాది పక్షులు వలసపోతాయి. వాటి సంఖ్య అంత అధికం.

కాగా పిరానాలు చాలా రుచికరమైనవి. కొన్ని సందర్భాలలో వేటగాడే ఆహారం అయిపోతాడు కదా! అలాగే నీటి ఎద్దడి ఏర్పడినపుడు పిరానాలు అధిక నీటివనరులు న్న ప్రాంతాలకి ఈదుకుంటూ పోతాయి. అయినా చాలావాటికి ఈ సౌకర్యం కరువవు తుంది. చిన్నచిన్న నీటికుంటల్లో బంధించబడతాయి. నీటిలో గిజగిజ కొట్టుకుంటా యి. ఆ సమయంలో కైమాన్ మొసళ్ళు వీటిని తృప్తిగా తింటాయి. ఇంకో విశేషం ఏమిటంటే గతంలో ఏ కొంగ పిల్లలనైతే ఇది ఘోరంగా తినేదో ఆ కొంగలే ఇప్పుడు ప్రాణంకోసం కొట్టుమిట్టాడుతున్న పిరానాలను పట్టి తృప్తిగా ఎగరేసుకొని మరీ తింటా యి. అదొక సృష్టి చక్రం. కొంగ పిల్లల్ని తిన్న పిరానాలే కొంతకాలం పోయాక ఆ కొంగలకి ఆహారంగా మారిపోతాయి. ఘోరమైన అరుణ పిరానా లక్షణం నదుల్లో, గుంపుల్లో ఎలా ఉందో చూసాం కదా! అభ్యంతరం లేకపోతే ఈ పిరానానే ఎక్వేరియం లో పెంచుకోవచ్చు. చూడడానికి అసహ్యంగా ఉండదు. తెల్లచుక్కలు ఎర్రని శరీర అర్ధ దిగువ భాగం బాగానే ఉంటుంది. కానీ వీటికి సజీవ ఆహారం అందించాలి. 20 వరకు ఒక ఎక్వేరియంలో ఉంచితే వీటి ప్రవర్తన గమనించవచ్చు. ఏదయినా కదిలినట్లయితే వెంటనే అన్నీ అక్కడికి చేరిపోతాయి. ఒకటి రెండు మాత్రం ఉంటే బిడియపడతాయి. ఒకదానినొకటి పురిగొల్పినట్లు ప్రవర్తిస్తాయి.

- జమ్మి కోనేటిరావు